ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:10.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తమ ప్రభుత్వం ఇచ్చిన "రైతు భరోసా పథకం" హామీని కచ్చితంగా అమలుజేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలియజేశారు.

2. డెంగ్యూ వ్యాధి నివారణకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యాచరణను సిద్ధం చేస్తుందని , రాష్ట్రాల సమన్వయంతో డెంగ్యూ నివారణకు కృషి చేస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా చెప్పారు.

3. నేరస్మృతి లోని 125 సెక్షన్ కింద ముస్లిం మహిళ భర్త నుంచి భరణం పొందేందుకు అర్హురాలని సుప్రీంకోర్టు ఈరోజు స్పష్టం చేసింది.

4. తెలంగాణ రాష్ట్ర DGP గా సీనియర్ IPS అధికారి జితేందర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. డిజిపి గా జితేందర్ ఈ సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.

**BHATTI:**

తమ ప్రభుత్వం ఇచ్చిన రైతు భరోసా పథకం హామీని రైతులకు కచ్చితంగా అందజేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలియజేశారు. ఖమ్మం కలెక్టరేట్ వద్ద జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమ ప్రభుత్వం రైతులకు వాగ్దానం చేసిన పెట్టుబడుల హామీని నెరవేరుస్తామని అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి నిధులు సమకూరకపోవటంతో రాష్ట్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్ను ప్రవేశపెట్టిందని అన్నారు. రైతు భరోసా పథకానికి

సంబంధించి రైతులు, ప్రజల  వద్ద నుండి అభిప్రాయాలను సేకరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పది జిల్లాలలో ఈ     అభిప్రాయసేకరణ  కార్యక్రమాన్ని  ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. వ్యవసాయ రంగానికి మద్దతుగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**PTC, KMM**

**DENGUE:**

దేశ వ్యాప్తంగా డెంగ్యూ వ్యాధిని అరికట్టేందుకు చేస్తున్న సన్నాహాలను సమీక్షించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా ఈరోజు ఢిల్లీలో సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... డెంగ్యూ వ్యాధి నివారణకు తమ మంత్రిత్వ శాఖ పథకాలను సిద్ధం చేస్తుందని, రాష్ట్రాల సమన్వయంతో ఈ వ్యాధిని అరికట్టేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. తమ మంత్రిత్వ శాఖ త్వరలో 24 గంటలు పనిచేసే డెంగ్యూ హెల్ప్ లైన్ ను ప్రారంభిస్తుందని, అలాగే రాష్ట్రాలు కూడా ఈ తరహా హెల్ప్ లైన్ ప్రారంభించాలని సూచించారు. మంచి సమన్వయం, కార్యాచరణ కోసం  విద్యా, గృహకల్పన, పట్టణాభివృద్ధి, వంటి మంత్రిత్వ శాఖలతో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సమావేశాలు నిర్వహిస్తుందని జెపి నడ్డా చెప్పారు.

**NSD**

**SC-MUSLIM**

నేరస్మృతి లోని 125 సెక్షన్ కింద ముస్లిం మహిళ భర్త నుంచి భరణం పొందేందుకు అర్హురాలని సుప్రీంకోర్టు ఈరోజు స్పష్టం చేసింది.    CRPC 125 సెక్షన్ కింద విడాకులు పొందిన భార్యకు ఆపద్ధర్మ భరణం చెల్లించాలని అంటూ దాఖలైన పిటిషన్ పై న్యాయమూర్తులు బివి నాగరత్న, అగస్టిన్ జార్జ్ మసీ తో కూడిన ధర్మాసనం విచారణ జరుపుతూ ఈ ఉత్తర్వు చేసింది. దరఖాస్తుల విచారణ పెండింగ్ లో ఉన్నప్పటికి ఒకవేళ మహిళ విడాకులు పొంది ఉంటే 2019 వివాహ హక్కుల పరిరక్షణ చట్టం కింద అమె భరణం పొందవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది.

**NSD**

**CM-HIGHWAYS:**

తెలంగాణ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో సమీక్షించారు. ప్రాంతీయ వలయ రహదారి RRR, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, విజయవాడ కారిడార్ లో భూ సేకరణ మొదలైన అంశాలపై ఆయన సమీక్ష జరిపారు. జిల్లా అధికారుల నుంచి సంబంధిత సమాచారాన్ని కోరారు. ఈనెలాఖరు లోగా సీనియర్ అధికారులకు పూర్తి సమాచారం అందించాలని ఆదేశించారు. ఉప్పల్ జంక్షన్ నుంచి మేడిపల్లి వరకు అతి పొడవైన రాష్ట్రంలోనే రెండవ అతి ఎత్తైన ఫ్లై ఓవర్ నిర్మాణంలో జాప్యం గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**PN**

**KISHAN:**

రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్ర మంత్రి ఈరోజు సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని అంబర్ పేట్లో పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. . రాష్ట్రంలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధి లో పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వేసేందుకు జీహెచ్ఎంసీ డబ్బు లేదని చెప్పడం విడ్డూరమని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హామీ అమలు చేయలేదని విమర్శించారు. రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇస్తున్న ఐదు కేజీల ఉచిత బియ్యం ప్రజలకు అందడం లేదని పేర్కొన్నారు. 10 గ్రాముల బంగారం, కళ్యాణలక్ష్మి, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు హామీలు ఎక్కడికి పోయాయని కేంద్ర మంత్రి ప్రశ్నించారు.

**MIDDAY**

**చెరువుల పునరుద్ధరణ**

హైదరాబాద్ నగరంలో అన్యాక్రాంతమైన చెరువుల పునరుద్ధరణకై చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి విపత్తు నివారణ ఇ. వి. డి. యం కమిషనర్ రంగనాథ్ అధికారులకు పిలుపునిచ్చారు. ట్రై సిటీ పరిధిలోని రెవెన్యూ , జి.ఐ.ఎస్ హట్ టీమ్స్ , ఇరిగేషన్ విభాగాలకు చెందిన అధికారులతో హైదరాబాద్ బుద్ధభవన్ లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నగరంలో గతంలో ఉన్న చెరువులు , ప్రస్తుతం ఉన్న చెరువుల వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

PTC, HYD

**జనగామ జిల్లా**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదింటి ఆడపిల్లలకు అండగా నిలిచారని జనగామ జిల్లా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఈరోజు పాలకుర్తి మండలానికి చెందిన 62 మంది లబ్ధిదారులకు 62 లక్షల 6 వేల 572 రూపాయల చెక్కులను యశస్విని రెడ్డి అందజేశారు.

పిటిసి, జనగామ

**DGP:**

తెలంగాణ రాష్ట్ర D.G.P. గా సీనియర్ I.P.S. అధికారి డాక్టర్ జితేందర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం DGP గా ఉన్న రవి గుప్తా ను హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. పంజాబ్, జలందర్ లోని వ్యవసాయ కుటుంబానికి చెందిన జితేందర్ 1992 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఆయన తమ పదవీకాలంలో వివిధ హోదాల్లో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. బెల్లంపల్లిలో ఏఎస్పీగా, అదనపు ఎస్పీ, ఎస్పీ గా మహబూబ్ నగర్, గుంటూరు లలోను, సిబిఐ, గ్రే హౌండ్స్ లోను ఆయన పనిచేశారు.

ప్రస్తుతం హోం శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. జితేందర్ 2025 సెప్టెంబర్ వరకు పదవిలో కొనసాగుతారు.

**PN**

**నిర్మల్ జిల్లా**

నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కింద రైతులందరికీ మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షా కార్డులు అందజేసినట్టు నిర్మల్ జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తెలిపారు. జిల్లా లోని పెంబి మండలంలోని అన్ని గ్రామాల రైతులకు మట్టి నమూనాలు సేకరించి రసాయనాలు వాడకంపై, అవగాహన కల్పించినట్టు ఆయన తెలిపారు. పెంబి మండలం ఇటిక్యాల్ గ్రామా నికి చెందిన రైతు గగ్లవత్ రెడ్డి ఆకాశవాణితో మాట్లాడుతూ... తమ గ్రామంలో రైతులందరికీ మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షా కార్డులు వ్యవసాయ అధికారులు అందజేసి ఎరువు లు ఎక్కువగా వాడవద్దని అవగాహన కల్పించారని తెలిపారు.

పిటిసి, నిర్మల్

**KHADI:**

2023-24 ఆర్థిక సంవత్సరంలో ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ వార్షిక టర్నోవర్ లక్షా 50 వేల కోట్ల రూపాయలను దాటిందిని, ఇదే సంవత్సరం 10 లక్షల కొత్త ఉద్యోగావకాశాలు కల్పించినట్లు కెవిఐసి తెలిపింది. గత పదేళ్లలో ఉత్పత్తిలో 315 శాతానికి పైగా, విక్రయాలలో 4 వందల శాతం పెరుగుదలను నమోదు చేసినట్లు సంస్థ ఛైర్మన్ మనోజ్ కుమార్ తెలిపారు. ఇదే సమయంలో కొత్త ఉపాధి అవకాశాలు 81 శాతం పెరిగాయన్నారు. గత సంవత్సరంలో 1 లక్ష 34 వేల కోట్ల రూపాయల మేరకు విక్రయాలు జరిగాయని చెప్పారు. కెవిఐసి 10 లక్షల 17 వేల కొత్త ఉద్యోగాలు కల్పించగా, అందులో అత్యధికంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ... ఆ ప్రాంతాలలోని వారికి ఉద్యోగాలిచ్చినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని చేనేత కళాకారులు రూపొందించిన ఖాదీ గ్రామోద్యోగ ఉత్పత్తుల డిమాండ్ గణనీయంగా

పెరుగుతోందని చెప్పారు. ప్రధానమంత్రి తీసుకొచ్చిన బ్రాండ్ శక్తి ఖాది ఉత్పత్తులు ప్రజల్లో జలు విశ్వాసం కల్పించిదని ఛైర్మన్ మనోజ్ కుమార్ చెప్పారు.

**MSL**

సీతక్క

మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ అలియాస్ సీతక్క మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున చేపట్టిన పలు కార్యక్రమాలను రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు సలహాలు అందజేశారు. పోష్టికాహారం, సంరక్షణ -భవిష్యత్ ఇస్తామని అని ప్రతి టీచర్ ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి భరోసాను ఇస్తూ పిల్లలని అమ్మబడి లాగా అంగన్వాడి కేంద్రం లో చేర్పించాలని సూచించారు.

PTC

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 10th JULY, 2024**

**SDP : HR** **PAGE NO: 01**

**KISHAN:** Union Coal Minister Kishan Reddy criticised State government for lacking behind in implementation of welfare programmes in the State. Talking to the media, Union Minister, after visitng Amberpet area under Secunderabad Parliament constituency today, said that people of the State are facing numerous problems and added that there are many problems in the Secunderabad Parliament constituency as well. He criticised the Greater Hyderabad Municipal Corporation (GHMC) for not having funds to install streetlights in many areas in the city. He said that despite being in power for 10 years, the BRS has not issued ration cards to people and Congress government also failed to provide new ration cards within 100 days of coming to power. He further said that the five kilogrammes of free rice provided by the BJP government are not being distributed to beneficiaries due to non-issuance of ration cards. He questioned Congress government as to what happened to promises of providing 10gms gold, Kalyana Lakshmi and electric scooters to college-going women. MIDDAY 14

**WEATHER:** Thunderstorm accompanied with lightning and gusty winds is likely to occur at isolated places in many districts of Telangana during the next five days,